ChimataMusic.com

# ఈ తూరుపు... ఆ పశ్చిమం..

**చిత్రం: పడమటి సంధ్యారాగం (1986)**

**పాడినవారు: S P బాలు, S జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: S P బాలు**

---

**పల్లవి:**

ఈ తూరుపు.. ఆ పశ్చిమం

సంగమించిన ఈ శుభవేళ..

పడమటి సంధ్యారాగాలేవో పారాణి పూసెనులే!!

యూ ఆవకాయ్.. మీ ఐస్ క్రీం..

దిసీజ్ ద హాట్ అండ్ స్వీట్ లవ్ స్ట్రీం..

యునైటెడ్ స్టేట్సాఫ్ హార్ట్స్ వియ్ హావ్.. లైక్ ఇండియన్ నమస్తే!!

**చరణం 1:**

ఆకశంలో తార.. సుడిగాలి కారని దీపం

గుడిలేని దైవం కోసం ఒడి చేరుకున్నదిలే!!

సాగరంలో కెరటం.. ఉప్పొంగిన నా హృదయం..

అలిసేది కాదనురాగం.. ఈ జన్మ సంగీతం!!

గ్రహణాలు లేని, ఆ తారలన్ని, గగనాన కలిసి ఈవేళ లోని..

కలిసింది ఈ బంధం.. కలిసింది ఈ బంధం!!

ఈ తూరుపు.. ఆ పశ్చిమం

సంగమించిన ఈ శుభవేళ..

పడమటి సంధ్యారాగాలేవో పారాణి పూసెనులే!!

**చరణం 2:**

Ladies and gentleman

This is your captain speaking from the cockpit.

Its unfortunate we caught fire on all the engines.

I advise you to put on your parachutes and bail out immediately.

చైత్ర కోయిలలెన్నో.. మైత్రి వేణువులూదే..

మనసైన మాటల కోసం.. మౌనాల ఆశలు పూసే!!

ఏడేడు రంగుల దీపం.. ఆ నింగిలో హరిచాపం

అరుణాల రుధిరంతోనే.. ఋణమైనదీ ప్రియ బంధం!!

ఏ దేశమైనా ఆకాశమొకటే.. ఏ జంట కైనా అనురాగమొకటే..

అపురూపం ఈ ప్రణయం.. అపురూపం ఈ ప్రణయం!!

ఈ తూరుపు.. ఆ పశ్చిమం

సంగమించిన ఈ శుభవేళ..

పడమటి సంధ్యారాగాలేవో పారాణి పూసెనులే!!

**యూ ఆవకాయ్.. మీ ఐస్ క్రీం..**

**దిసీజ్ ద హాట్ అండ్ స్వీట్ లవ్ స్ట్రీం..**

**హు హు హు హూ హు హూ హు..  హు హు హు హు.. !!**